నవతెలంగాణ
మహబూబ్‌నగర్
1
శుక్రవారం 17 ఫిబ్రవరి 2023



కొనసాగుతున్న దేహదారుఢ్య పరీక్షలు

నవ తెలంగాణ- మహబూబ్‌నగర్

పోలీస్ శాఖలో ఖాళీగా ఉన్న కానిస్టేబుల్ ఎస్సై ఉద్యోగుల భర్తీ ప్రక్రియ కొనసాగు తున్నట్లు పోలీస్ శాఖ వారు వెల్లడించారు. గురువారం స్థానిక స్టేడియం గ్రౌండ్స్ లో ఉదయం 5.00 గంటల నుండి దేహ దారుఢ్య పరీక్షలు ప్రారంభం ప్రారంభించినట్లు తెలిపారు. ఈ రోజు మహిళా అభ్యర్థులకు జరిగిన పరీక్షలలో 1036 మంది అభ్యర్థులు హాజరు కావలసి ఉండగా, 844 మంది హాజరైతే వీరిలో 425 మంది అభ్యర్థులు ఈవెంట్స్ పూర్తిచేసి తరువాతి పరీక్షకు అర్హత సాధించినట్లు పోలీస్ వర్గాలు వెల్లడించారు.దేహ దారుఢ్య పరీక్షకు సాఫీగా సాగేందుకుగాను ఎగ్జామ్స్ చీఫ్ సూపరింటెండెంట్లు యోగేష్ గౌతమ్, జిల్లా ఎస్పీ కే. నరసింహ ప్రత్యేకంగా పరివేక్షించారని తెలిపారు. సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ కొరకు డీపీఓ సిబ్బంది, ఇతర అధికారులు ఆయా ఈవెంట్ల దగ్గర తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. , అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక సహాయం...


నవతెలంగాణ- రాజాపూర్



రాజాపూర్ మండలంలోని దొండ్లపల్లి గ్రామంలో కావాలి నర్సిములు(48) అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి నర్సిములుకు సంతాపం తెలిపి, ఆర్థిక సాయన్ని పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి ఆధ్వర్యంలో యువసేన నాయకుల ద్వారా అర్థిక సహయం అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మీదేవి రంజిత్ గౌడ్, పండ్ల సత్యనారయణ, కావలి దశరత, అంజనేయులు, వెంకటయ్య, శ్రీనివాసులు నాయకులు, యువసేన నాయకులు, పాల్గొన్నారు.

సమస్యల్లో బౌరాపూర్

- సమస్యలను గాలికి
- నల్లమల అడవిలో శివరాత్రికి చెంచుల జాతర
- సందర్శకుల సమస్యలు పట్టించుకోని అధికారులు
- బౌరపూర్ జాతరను పటిష్టంగా నిర్వహించాలి
- నాగర్ కర్నూల్ జిల్లా టీపీపీ అధ్యక్షులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ



నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజక వర్గంలోని పదర మండలం కేంద్రంలోని బౌరాపురం. భౌరాపురంలో శివాలయం ఉంది. శివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించ నున్నారు. అటవీ ప్రాంతంలో చెంచుల ఆరాధ్య దైవంగా వెలిసిన ఈ ఆలయంలో పరమ శివుడిని చెంచులు ఇంటి అల్లుడిగా భావిస్తూ ప్రత్యేక పూజలు చేపడుతుంటారు.శివరాత్రి రోజున నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం బౌరాపూర్‌లో చెంచులు భక్తి శ్రద్ధలతో జరిపే శివపార్వతుల కల్యాణోత్సవం కార్యక్రమం, భౌరాపూర్ జాతరను సకల సౌకర్యాలతో పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని చెంచులు కోరుతున్నారు. భౌరాపూర్ జాతరకు విచ్చేసే చెంచులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అన్ని సౌకర్యాలు సమకూర్చాలని తెలిపారు. అందుకు వివిధ శాఖల అధికారులకు బాధ్యతలను అప్పగించాల్సి ఉంది.జాతరలో ఎక్కడా ప్లాస్టిక్ వినియోగం లేకుండా పకడ్బందీగా చర్యలు తీసుకోవడంలో అధికారులు పూర్తిగా విఫలమవుతున్నారు. మంచినీరు,విద్యుదీకరణ, వైద్య సదుపాయాలు, 108, ఫైర్ వాహనం,తాత్కాలిక మరుగుదొడ్లు, మంచినీటి సదుపాయం వంటి మౌళిక సదుపాయంతో పాటు చెంచు భక్తులకై ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయాలనీ చెంచు సేవా సంఘం నాయకులు తెలిపారు.వాలంటీర్లను నియమించి ఎక్కడ అపరిశుభ్రత లేకుండా చూసుకోవాలని పంచాయతీరాజ్, అటవీ, ఐటిడిఏతో పాటు స్వచ్ఛంద సంస్థల సేవలను ఉపయోగించుకోవాల్సి ఉంది. గత సంవత్సరం కంటే ఈ సారి ఎక్కువ భక్తులు వచ్చే అవకాశం ఉంది. దీనికి అనుగుణంగా 17,18 తేదీల్లో రెండు రోజుల పాటు నిర్వహించే జాతరకు పకడ్బందీగా ఏర్పాట్లు ఉండాలని కోరారు. భౌరాపూర్ జాతరతో పాటు శివరాత్రి సందర్భంగా శ్రీశైలం వెళ్లే భక్తులకు మార్గ మధ్యలో పెంటల వద్ద మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని జిల్లా వైద్య శాఖ వారు నిర్వహించాలని కొరారు.ఈ మొత్తం కార్యక్రమానికి నోడల్ అధికారినీ నియమించాల్సి ఉంది. లింగాల తాహసీల్దార్,అన్ని ఏర్పాట్లను చూసుకోవాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేయాల్సి ఉంది.భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలు మ్యాపింగ్ చేసి వారికి ఎక్కడ ఏ సదుపాయం ఉందో తెలిసే విధంగా ఏర్పాట్లు చేయాలని కోరుతున్నారు. అమ్మవారి కల్యాణానికి కావాల్సిన సామాగ్రి, పూజ సామాగ్రిని అందుబాటులో ఉంచాల్సి ఉంది.



సమస్యల్లో సందర్శకులు

సాయంత్రం 6 గంటల లోపు గమ్య స్థానానికి చేరుకునే విధంగా చూసుకోవాలని ఆ తర్వాత ఎట్టి పరిస్థితిలో రిజర్వ్ ఫారెస్ట్ లోపలికి అనుమతించ బడదు. సాధ్యమైనంతవరకు బస్సులో మినీ వ్యాన్లలో నే ప్రయాణం చేయాల్సి ఉంది.తాగునీరు అల్పాహారం భోజనాలు వంటివి అడవిలో అక్కడక్కడ స్టాల్స్ పెట్టాల్సి ఉంది. సందర్శకుల కోసం బౌరాపూర్ జాతరను పటిష్టంగా నిర్వహించాలి.

> దట్టమైన నల్లమల అటవీ ప్రాంతంలో బౌరాపూర్ జాతర. పురాతన కాలం వందల సంవత్సరాల క్రితమే చెంచుల నాగరికతను వ్యక్తపరిచే ఈ జాతర ఉమ్మడి రాష్ట్రంలో వెలుగులోకి రాలేదు. తెలంగాణ రాష్ట్రం రాగానే ఈ పండుగను వైభవంగా నిర్వహిస్తామని పాలకులు తెలిపారు. రెండు మూడు సంవత్సరాలు అట్టహాసంగా నిర్వహించినప్పటికీ ఆతర్వాత ఈపండుగ సంస్కృతి సాంప్రదాయాలపై దృష్టి పెట్టడం. ఆచార వ్యవహారాల ప్రదర్శన చేయాలి. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం చెంచు జాతర బౌరాపూర్‌ను చారిత్రాత్మకంగా జరిగేలా అభివృద్ధి చేయాలని ప్రజాసంఘాలు కోరారు.

భౌరాపూర్ ను రాష్ట్ర ప్రభుత్వమే అభివృద్ధి చేయాలి



తెలంగాణలోని చెంచులకు ఆదిమ జాతి సంస్కృతి సంప్రదాయాలను వ్యక్తీకరించే బౌరాపూర్ జాతర అత్యంత పురాతన కాలం నాటిది. తెలంగాణ రాష్ట్రం తరువాత ఈ పండుగకు రెండు మూడు సంవత్సరాలు ప్రాధా న్యత ఇచ్చారు. ఆతర్వాత అరగొర నిధులతో నిర్వహణను గాలికి వదిలేశారు. ఇప్పటికైనా చెంచు జాతి కోసం ఉన్న భౌరాపూర్ జాతరను రాష్ట్ర ప్రభుత్వమే జాతీయ జాతరల మాదిరిగా అభివృద్ధి చేయాలని కోరారు.

- చిక్కుడు వంశీకృష్ణ
డీసీసీ అధ్యక్షులు నాగర్ కర్నూల్

ఆలయ అభివృద్ధికి కృషి: ఎమ్మెల్యే

నవ తెలంగాణ - మిడ్జిల్



చెన్నకేశవ స్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి తెలిపారు. గురువారం మండలంలోని వెలుగమ్ముల గ్రామంలో శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయ పునర్నిర్మానికి 50 లక్షలు రూపాయలు మంజూరు చేశామని తెలిపారు. స్థానిక నాయకులతో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని మతాలకు గౌరవిస్తూ నిధులు కేటాయిస్తున్నారని తెలిపారు కుల మతాల కచ్చితంగా అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. స్థానిక నాయకులు ఆలయ అభివృద్ధికి రాజకీయాల కచ్చితంగా కృషి చేయాలని సూచించారు. అంతకుముందుకు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆలయ కమిటీ సభ్యులు పూర్ణకుంభంతో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి ఘనంగా స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ శశిరేఖ బాలు మాజీ ఎంపీపీ కాంతమ్మ బాలస్వామి, ఇంచార్జి ఎంపీపీ తిరుపతమ్మ, టీఆర్ఎస్ మండల అధ్యక్షులు పాండు యాదవ్ నాయకులు బాల్ రెడ్డి సుదర్శన్ బాబా. బంగారు కృష్ణయ్య ఆలయ కమిటీ చైర్మన్ రఘుపతి రెడ్డి స్థానిక సర్పంచి. గ్రామస్తులు మన్యం కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

18న మహా శివరాత్రి వేడుకలు

బిజినేపల్లి : మండల పరిధిలో పాలెం గ్రామంలో శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం అనుబంధంలోఉన్న శ్రీ రామలింగేశ్వర స్వామి శివాలయం నందు మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని ఈనెల 18న శనివారం రోజు మహాశివరాత్రి వేడుకలు నిర్వహించినున్నట్లు ఆలయ చైర్మన్ జున్నా శేఖర్ రెడ్డితెలిపారు.ఈ ప్రాంతంలోని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపాకటాక్షాలకు పాత్రులు కాగలరని కోరారు.

రామారావు చిత్రం ముద్రణకు హర్షం

ధరూర్ : వెండితో తయారు చేసే 100 రూపాయల కాయన్ పై టీడీపీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు చిత్రం ముద్రణకు భారత ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం శుభ పరిణామని టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఉప్పేరు సుభాన్ అన్నారు. జిల్లా కేంద్రంలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నందమూరి తారక రామారావు ఒక రాజకీయ పార్టీ వ్యవస్థాపకుడు మాత్రమే కాదు భారత చలనచిత్ర రంగంలో తెలుగు సినిమాల్లో వైవిధ్యమైన పాత్రలు ధరించి తెలుగు చలనచిత్ర ప్రేక్షకుల హృదయాలలో రాముడు, కృష్ణుడు, భీముడు, భీష్ముడు, దుర్యోధనుడుగా చెరగని ముద్ర వేసుకున్న మహానటుడని కొనియాడారు. ఆ మహానుభావుడికి వంద రూపాయల వెండి కాయిన్ ముద్రణకు నిర్ణయం తీసుకోవడం పై హర్షం వ్యక్తం చేశారు.



ఇంటింటికీ 'కాంగ్రెస్'



నవ తెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

మరో ఆరు నెలల తర్వాత తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ పార్టీ. ధరణి వల్ల అనేక మంది రైతులు ఇబ్బందులు పడుతున్నారు అవన్నీ మా అధిష్టానం పరిశీలిస్తుంది. అధికారంలోకి రాగానే ధరణి వెబ్ సైట్ ను రద్దు చేయడమే గాక ఒకేసారి రెండు లక్షల రుణమాఫీ సొంత ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల ఆర్థిక సాయం అందజేస్తామని అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డీసీసీ అధ్యక్షులు చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. హాస్య హాత్ జోడోయాత్ర లో భాగంగా గురువారం పుల్పర్లు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో ఇప్పుడున్న దీర్ఘకాలిక ప్రణాళికలు అన్ని అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిందని గుర్తు చేశారు. ఒక్కసారి ఉమ్మడి జిల్లాలో నిర్మించిన ప్రాజెక్టులను గమనంలోకి తీసుకోండని ఆయన గుర్తు చేశారు. శ్రీశైలం మొదలుకొని జూరాల దాకా కల్వకుర్తి తిప్పల పథకం కోయిల్ సాగర్ నెట్టెంపాడు బీమా పూర్తి చేయడంతో పాటు నేడు నిర్మాణ దశలో ఉన్న పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని సైతం కాంగ్రెస్ పార్టీ తలపెట్టిందేనన్నారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత రుణమాఫీ అంటూ నాలుగు డఫాలుగా మాఫీ చేస్తే మిత్తికే సరిపోయిందని ఆయన అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పేరుతో ఒక్కో ఊరిలో 20 నుంచి 50 దాకా నిర్మించిన ఘనత కాంగ్రెస్‌కు దక్కుతుందన్నారు. రాష్ట్రం కోసం ఆ విరళంగా ఉద్యమాలు చేసిందన్నారు. రెండు రాష్ట్రాలలో నష్టపోతామని తెలిసికూడా తెలంగాణ రాష్ట్రం ఇచ్చి నా ఘనత కాంగ్రెస్‌కు దక్కుతుందన్నారు. ఈ రాష్ట్ర ప్రజలు సంక్షేమ పథకాలు అమలుతోపాటు త్యాగపూరితమైన కాంగ్రెస్ పార్టీను ఈసారి అధికారంలోకి తీసుకురావాలని ఆయన పిలుపునిచ్చారు.

ఇటుక బట్టీ కార్మికులను ఆదుకోవాలి : సీఐటీయూ

నవతెలంగాణ-జడ్చర్ల



జడ్చర్ల పరిసర ప్రాంతాల్లో ఇటుక బట్టీలలో పని చేస్తున్న వలస కార్మికులను ఆదుకోవాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి, జిల్లా సహాయ కార్యదర్శి తెలుగు సత్తయ్య డిమాండ్ చేశారు. గురువారం జడ్చర్ల మండల పరిధిలోని గంగాపురం, నాగసాల, బూరుగుపల్లి, బండమీదిపల్లి ,దేవుని గుట్ట తండా , పోలేపల్లి ,పెద్దపల్లి, వల్లూరు తదితర గ్రామాల్లో ఇటుక బట్టీల కార్మికుల సర్వే నిర్వహించారు. ఇటుక బట్టీల వద్ద పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటుక బట్టీల్లో బీహార్, ఒరిస్సా, మహారాష్ట్ర, జార్ఖండ్ చతీస్‌ఘడ్, బెంగాల్, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్ తదితర రాష్ట్రాల వలస కార్మికులు ఉన్నారని, వారితో రోజుకు 12 గంటల పాటు పని చేయిస్తున్నారని తెలిపారు. వారి పిల్లలకు చదువు సంధ్యలు, ఆరోగ్యానికి సంబంధించిన టీకాలు ఏ ఒక్కటి అందడం లేదన్నారు.అక్కడే నివసించే వలస కార్మికులకు కనీస వసతులు కూడా ఏర్పాటు చేయలేదని, తడకలు రేకులతో షెడ్లు వేయించి రేయింబవళ్లు ఇటుక బట్టీల యాజమానులు పని చేయిస్తున్నారని, గుర్తుచేశారు. ఆడ మగ జంటకు నెలకు 16 వేల నుంచి 18వేలు ఇస్తున్నారని తెలిపారు. రాత్రిపూట కూడా లైట్లు వేసి పనులు చేస్తున్నారని, వలస వచ్చిన కార్మికులకు బీమా కార్డులు ఎలాంటి ఇతర గుర్తింపు కార్డులు కూడా లేవని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఫ్యాక్టరీ ఇన్‌స్పెక్టర్, రెవెన్యూ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని వలస కార్మికుల లెక్కలు తీసి వారికి అంతరాష్ట్ర వలస కార్మిక చట్టాన్ని అమలు చేయించాలని కోరారు. కనీస వేతనాలు ఇప్పించాలని,ఎనిమిది గంటల పని అమలుపరచాలన్నారు. ప్రావిడెంట్ ఫండ్, ప్రమాద బీమా ఇతర కనీస వసతులు కల్పించాలన్నారు . పిల్లలకు విద్యా, వైద్యం పౌష్టికాహారం అందించే రకంగా చర్యలు చేపట్టాలని,లేనిచో సీఐటీయూ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.



'పది పరీక్షలకు సన్నద్ధం చేయాలి'

పెద్దకొత్తపల్లి : పది విద్యార్థులను పరీక్షలకు సన్నద్ధం చేయాలని రాష్ట్ర పర్యవేక్షణ బృందం సభ్యులు చంద్రశేఖర్, జగదీశ్వర్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని చంద్రకల్ ,ముష్టి పల్లి, మండల కేంద్రంలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను రాష్ట్ర పర్యవేక్షణ బృందం సభ్యులు చంద్రశేఖర్, జగదీశ్వర్ రెడ్డి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులను పరీక్షలకు సన్నద్ధం చేయాలని, వారికి ప్రత్యేక తరగతులను నిర్వహించాలని, ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్న సమయంలో స్నాక్స్‌ను అందించా లన్నారు. అదేవిధంగా విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహిం చాలని వారు ఉపాధ్యాయులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా డీసీఈ బి సెక్రెటరీ, అసిస్టెంట్ కమిషనర్ రాజశేఖర్ రావు జిల్లా సెక్రోల్ అధికారి భరపటి వెంకటయ్య తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ కార్యకర్తలకు శివకుమార్ రెడ్డి భరోస



ధన్వాడ : కాంగ్రెస్ కార్యకర్తలకు కాంగ్రెస్ భరోస ఇస్తుందని కాంగ్రెస్ మాజీ జిల్లా అధ్యక్షులు శివ కుమార్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని మండల స్థాయి సమావేశంలో గురువారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ కార్యకర్తలకు పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి చేపడుతున్న పాద యాత్రకు ధన్వాడ మండలంలో ఉన్న కార్యకర్తలకు శివ కుమార్ రెడ్డికి మద్దతు తెలిపారు.ఈ సమావేశానికి పాల్గొన్న జిల్లా నాయకులు శివకుమార్ మండల నాయకులు నరహరి బాలకృష్ణయ్య సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.





సేంద్రీయ వ్యవసాయ విధానం నేటి తరానికి అవసరం

- జీబీఆర్ చారిటబుల్ ట్రస్టు చైర్ పర్సన్ గువ్వల అమల



అచ్చంపేట రూరల్ : ఆరోగ్యవంతమైన సమాజం కోసం, భవిష్యత్ తరాల కోసం సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించాల్సిన బాధ్యత అందరిపై ఉందని జీబీఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్‌పర్సన్ గువ్వల అమల అన్నారు. గురువారం మహబూ బ్‌నగర్ జిల్లా కేంద్రంలో రాజా నరసింహ అనే సాధారణ రైతు తన కుమారుడి వివాహంలో మహబూ బ్‌నగర్ జిల్లా పరిధిలో రైతులు పండించిన సేంద్రియ వ్యవసాయ ఆహారధాన్యాలను సేకరించి పెండ్లి భోజనం వడ్డించి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. వివాహ వేడుకలకు హాజరై ఆర్గానిక్ భోజనం పెట్టిన రైతును కలిసి అభినందించారు. 32 రకాల ఆర్గానిక్‌తో పండించిన ఆహార ఉత్పత్తుల ప్రదర్శనశాలను పరిశీలించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని అచ్చంపేట ప్రాంతంలో కూడా మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళలకు ఆర్గానిక్ భోజనం వడ్డించాలనుకుంటున్నట్లు ప్రకటించారు. సేంద్రియ వ్యవసాయ పద్ధతులను అనుసరిస్తు రైతు తన కుమారుడి వివాహ వేడుకల్లో సేంద్రియ వ్యవసాయంలో పండించిన అనేక రకాల ఆహార ఉత్పత్తులను, పలు రకాల వంటకాలతో అత్యంత సంప్రదాయ పద్ధతిలో ఎలాంటి ప్లాస్టిక్ వాడకం లేకుండా పెళ్లిలో వడ్డించి ఆదర్శంగా నిలిచారన్నారు.





పేదల అభివృద్ధికి చదువు ప్రామాణికం : ఉప్పల వెంకటేష్



నవ తెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

చదవాలి బిడ్డ... సమాజం గర్వపడేలా. పేదల అభివృద్ధికి చదువు ప్రామాణికం కావాలి. చదువు లేనిది అభివృద్ధి శూన్యం. ఈ సమాజంలో దేవుడు అందరిని సమానంగా చూడలేదని ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ అన్నారు. గురువారం కల్వకుర్తి మండలం రఘుపతి పేట గ్రామంలో ఆయన సుమారు 500 మందికి ఉచిత దుస్తులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన అనేక అంశాలను విద్యార్థులకు బోధించారు. ప్రభుత్వ విద్యాలయాలు బడుగు బలహీన వర్గాలు పేదలకు ఆలయాలుగా మారినప్పుడే అందరికీ సమాన విద్య సాధ్యమని ఆయన గుర్తు చేశారు. నేను సంపాదించిన దాంట్లో 90 లక్షల ఖర్చు చేసి అందరికీ బట్టలను పంపిణీ చేయాలనే లక్ష్యంగా పెట్టుకున్నారని ఆయన తెలిపారు. సమాజంలో ఉన్నత శిఖరాలకు ఎదిగి అమ్మ ఇచ్చిన జన్మకు సార్థకత తీసుకురావాలని ఆయన పిల్లలకు బోధించారు. తద్వారా కుటుంబం ఆర్థిక పరిస్థితిని మెరుగుపరుచుకోవడానికి కృషి చేయాలన్నారు. ఎన్నారై డబ్బులు కాదు ట్రస్ట్ ద్వారా సేకరించిన నిధులు అసలే కావు నేను సొంతంగా కష్టపడి సంపాదించిన డబ్బులనే ఇలా పేదలకు అందజేస్తున్నానని ఆయన గుర్తు చేశారు. రఘుపతి పేటలో నిరుపేదలైన వారికి పది ఇండ్లు నిర్మించుకోవడానికి ఆర్థిక సాయం అందజేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రఘుపతి పేట జిల్లా పరిషత్ ప్రధానో పాధ్యాయుడు బాలు నాయక్ ,తలకొండపల్లి ఎంపీపీ నిర్మల శ్రీశైలం, శృతిలయ అకాడమీ కళాకారులు దాసు ,తర్వాత బుచ్చయ్య ,శ్రీశైలం గౌడ్ పాల్గొన్నారు.





ఇండ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని వినతి

నవ తెలంగాణ - వనపర్తి రూరల్

ఇండ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ విలేకరులు తాహసీల్దార్ రాజేందర్‌గౌడ్‌కు గురువారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్‌యాదవ్ మాట్లాడుతూ ప్రజలు, ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తున్నది జర్నలిస్టులేనని అన్నారు. విలేకరులకు జీతాలు లేక నానా ఇబ్బందులకు గురవుతున్నారని ఆదేవన వ్యక్తం చేశారు.పాత్రికేయులకు ప్లాట్లు, ఇండ్లు కేటాయించి న్యాయం చేయాలని కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసేందుకు వెళ్లగా కలెక్టర్ అందుబాటులో లేకపో వడంతో తాహసీల్దార్‌కు వినతిపత్రం అందజేసినట్లు పేర్కొన్నారు. వెంటనే ప్రజాప్రతినిధులు, అధికా రులు చర్చించి తమకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు వెంకటేశ్వర్లు , జానంపేట రాములు , రమేష్, పుట్టినేని గోపాలకృష్ణ నాయుడు, దేవిర్రాజు , నక్క వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్‌నగర్లో 'కంటి వెలుగు'



ఆత్మకూర్ : ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలోని ఐదో వార్డు అంబేద్కర్ నగర్లో ని కమ్యూనిటీ హాల్ వద్ద కంటివెలుగు కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ గాయత్రి రవికుమార్, కౌన్సిలర్ పోషన్నలు గురువారం ప్రారంభిం చారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రజలు వినియో గించుకోవాలని వారు కోరారు. కార్యక్ర మంలో మున్సిపల్ కమిషనర్ రమేష్, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవికుమార్ యాదవ్, పట్టణఅధ్యక్షుడు జానకిరాములు, ఎస్సీసెల్‌పట్టణ అధ్యక్షుడు కిషోర్, వైద్యసిబ్బంది సురేందర్‌గౌడ్ , సామ్రాజ్యలక్ష్మి ,డా. నిస్సార్, రాజమణి పాల్గొన్నారు.

ప్రాక్టికల్ పరీక్ష కేంద్రాల తనిఖీ



నవ తెలంగాణ - వనపర్తి రూరల్

జిల్లాలో ఈ నెల 15 నుంచి నిర్వహిస్తున్న ప్రాక్టికల్ పరీక్షలు సజావుగా జరుగుతున్నట్లు డీఈఓ జాకీర్ హుస్సేన్ తెలిపారు. గురువారం వనపర్తి జిల్లా కేంద్రంలోని రావుస్ జూనియర్ కాలేజ్ , ప్రభుత్వ బాలుర కళాశాల పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు. ఉదయం జరుగుతున్నటువంటి పరీక్షలకు 1418మంది విద్యార్థులకు గాను 1324 మంది హాజరు కాగా 94 మంది గైహాజరయ్యారని తెలిపారు. మధ్యాహ్నం జరిగిన పరీక్షలకు 1089 మందికి గాను1037 విద్యార్థులు హాజరు కాగా 52 మంది గైర్హాజరైనట్లు తెలిపారు.

సీఎం జన్మదినాన్ని నిర్వహించుకోవాలి



కొత్తకోట : అలుపెరుగని నాయకుడు, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా జరుపుకోవాలని టీఆర్ఎస్ యువ నాయకులు, భారత జాగృతి యువజన విభాగం జిల్లా కన్వీనర్ దాసరి విజయ్‌ముదిరాజ్ అన్నారు. గురువారం కొత్తకోటలో స్థానిక లేకరులతో ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమ పథకాలతో పరుగులు పెడుతున్న అబివృద్ధిని చూసి దేశప్రజలు తెలంగాణ వైపు దృష్టి సారిస్తున్నారని అన్నారు. నీళ్లు, నిధులు, నియామకాలు అనే లక్ష్యంతో ఉద్యమించి స్వారాష్ట్రాన్నిసాధించుకున్నాం ఆ లక్ష్య సాధనలో సీఎం శ్రమిస్తూ ఎనిమిది ఏళ్లలో అభివృద్ధి బాటలు వేశారని అన్నారు. తెలంగాణలో రైతుబంధు, రైతు బీమా, దళిత బంధు, మిషన్ భగీరథ, మిషన్‌కాకతీయ , షాదీ ముబారక్ , కళ్యాణలక్ష్మి, కంటివెలుగు, ప్రాజెక్టుల నిర్మాణంవంటి సంక్షేమ పథకాలు దేశమంతా అమలయితే దేశం అబి వృద్ధిలో అగ్రగామిగా నిలు స్తుందన విశ్వాసం ప్రజల్లో నెలకొన్నదని అ న్నారు. దేశం తెలంగాణను ఆదర్శంగా తీసుకొని తమ రాష్ట్ర ప్రగతి చిత్రాన్ని గిసుకునేలా మన రాష్ట్రాన్ని తీర్చిదిద్దారని అన్నారు. కేసీఆర్ నాయకత్వంలో దేశంలోని విభిన్న రాజ కీయ పక్షాలు ఒక తాటి మీదకి రావటం బీఆర్ఎస్ పేరుతో కేసీఆర్ జాతీయ పార్టీ పెట్టడంతో మోదీ ప్రభు త్వానికి కంటిమీదకునుకు లేకుండా పోయిందని అభిప్రా యపడ్డారు. కేసీఆర్ దేశప్రగతి కోసం ముందుకు సాగుతున్నాడని అన్నారు. రేపటి నవీన భారత్‌ను నిర్మించేందుకు ముందుకు స్వాగతిస్తున్నారని అన్నారు.

నిత్యాన్నదానానికి ఆర్థికసాయం



వనపర్తి రూరల్ : శివ స్వాముల నిత్యాన్నదానానికి పెద్దమందడి ఎంపీపీ తూడి మెగా రెడ్డి రూ.1,50,000లు ఆర్థికసాయం అందజేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఎంపీపీ నివాస గృహంలో శివదీక్ష సేవ సమితి అధ్యక్షుడు శ్రీశైలం, ప్రధాన కార్యదర్శి బొడ్డుపల్లి పరశురాంలకు అందజేశారు. ఈ సందర్భంగా చింతల హనుమాన్ దేవాలయం శివదీక్ష సేవాసమితి శివ స్వాములు ఆర్థికసాయం అందజేసిన ఎంపీపీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో జైపాల్‌రెడ్డి, బుచ్చన్న, శివదీక్ష సేవాసమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీశైలానికి బయలుదేరిన శివస్వాములు



ఆత్మకూరు : గత కొన్ని రోజులుగా శివదీక్ష చేస్తున్న శివస్వాములు గురువారం శ్రీశైలంకి బయలు దేరారు.ఆత్మకూరు మండలంలోని రేచింతల గ్రామ సర్పంచ్, గ్రామస్తులు స్వాములకు ఘనంగా వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో సర్పంచ్ సరోజ రాఘవేందర్, ఎంపీటీసీ, ఉపసర్పంచ్, ప్రజాప్రతినిధులు, వార్డు మెంబర్లు, భక్తులు గ్రామస్తులు పాల్గొన్నారు.

గృహప్రవేశ వేడుకల్లో కాంగ్రెస్ నాయకులు

ఆత్మకూర్ : ఆత్మకూరు మండలంలోని మేడపల్లి గ్రామంలో గ్రామ ఉపసర్పంచ్ గొల్ల నాగన్న నూతన గృహప్రవేశానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి నాగరాజుగౌడ్, రాష్ట్ర నాయకులు కత్తెపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, యువజన కాంగ్రెస్ మక్తల్ నియోజకవర్గ అధ్యక్షులు తులసిరి రాజ్ యాదవ్, ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పరమేష్, మండల అధ్యక్షుడునల్లగొండశ్రీనివాసులు,కార్యకర్తలుహాజరైశుభాకాంక్షలు తెలిపారు.



విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

- కలెక్టర్ తేజస్ నందులాల్ పవర్
- ఇద్దరు అంగన్వాడీ టీచర్లపై సస్పెన్షన్









నవ తెలంగాణ - పానగల్

అధికారులు విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని కలెక్టర్ తేజస్ నందులాల్ పవర్ అన్నారు. పానగల్ మండల కేంద్రంలో గురువారం ఆకస్మికంగా సందర్శించారు.ఒకటి,రెండో అంగన్‌వాడీ సెంటర్‌ల అంగన్‌వాడీ టీచర్లువిధులకు హాజరుకాకపోవడంతో ఇద్దరు అంగన్వాడీ టీచర్లను కలెక్టర్ తేజస్ నందు లాల్ పవర్ సస్పెండ్ చేశారు. అనంతరం పాన్‌గల్ బాలుర ఉన్నత పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయులతో కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులతో విద్య బోధనపై అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడానికి కృషి చేయాలని ఉపాధ్యాయులు సూచించారు. విద్యార్థుల హాజరు శాతం పెంచుకోవాలని అన్నారు. ఉపాధ్యాయుల రికార్డులు,మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. మధ్యాహ్నం భోజన విషయాన్ని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు . ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి దస్తావేజును పరిశీలించారు. రోగుల పరిస్థితిని డాక్టర్ హరినాథ్ రెడ్డిని అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులు ప్రశాంతంగా వార్షిక పరీక్షలపై చర్చించారు. ప్రణాళికా బద్దంగా చదవాలని విద్యార్థులకు సూచించారు. పాఠశాల ఆవరణంలో ద్విచక్రాలు పెట్టడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు . వివిధ శాఖ అధికారులను ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. విధి నిర్వహణలో అధికారులు, నిర్లక్ష్యం చేస్తే ఎంతటి వారైనా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తాహసీల్దార్ యేసయ్య, ఎంపీడీవో నాగేశ్వర్ రెడ్డి, పీఆర్‌ఏ ఈ సత్యం, జిల్లా పౌర సరఫరాధికారి తదితరులు పాల్గొన్నారు.

నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలి

- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి



వనపర్తి : నిర్దేశించిన ప్రభుత్వ లక్ష్యాలను సకాలంలో పూర్తి చేసే దిశగా అధికారులు కృషి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. గురువారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి కంటి వెలుగు, పోడు భూములు, 58, 59, 76, 118 ప్రభుత్వ జీ.ఓ. ల ప్రకారం చేయవలసిన క్రమబద్దీకరణ, తెలంగాణకు హరితహారం, రెండు పడక గదుల నిర్మాణాలపై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం నిర్వహించి సమీక్షించారు. ఈ వీడియో సమావేశంలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్ తో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరం నుంచి పాల్గొన్నారు. సీఎస్. మాట్లాడుతూ జిల్లాలో కంటి వెలుగు శిబిరాల నిర్వహణ పట్ల శ్రద్ధ వహించాలని, రానున్న వేసవి దృష్టిలో ఉంచుకొని శిబిరాల వద్ద అవసరమైన చల్లని నీరు, ఓఆర్ఎస్ ను అందుబాటులో ఉంచడం వంటి ముందు జాగ్రత్త ఏర్పాట్లు చేయాలని సీఎస్ అన్నారు. పోడు భూముల పట్టాల పంపిణీ కొరకు జిల్లా స్థాయి కమిటీ వద్ద పెండింగ్ లో ఉన్న దరఖాస్తులు త్వరగా ఆమోదించాలని సూచించారు. జిల్లాలో ఆమోదించిన దరఖాస్తుల్లో పట్టాదారు ఫోటో, ఇతర వివరాలు పాలిగాన్ చెక్ చేసి, సరిగ్గా ఉన్న దరఖాస్తులు వెంటనే పట్టా పాస్ పుస్తకాల ముద్రణకు పంపాలని పేర్కొన్నారు. తెలంగాణకు హరితహారం కింద వచ్చే సంవత్సరంలో అవసరమైన మొక్కల పెంపకం నర్సరీలో పూర్తి చేయాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులకు ,మున్సిపల్ కమిషనర్లు, తాహసీల్దార్‌లకు పలు సూచనలు చేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కంటివెలుగు కింద ఔట్ సోర్సింగ్ సిబ్బంది జీతాలు ఎప్పటి కప్పుడు అందించాలని, జిల్లాకు వచ్చిన ప్రిస్క్రిప్షన్ కళ్ళద్దాలను ఏ.ఎన్.ఎం. ల వారీగా విభజించి లబ్దిదారులకు పంపిణీ పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. జీవో 58 59 పై తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, ఆర్డీవో పద్మావతి, డీఎంహెచ్వో రవిశంకర్, డీ ఎఫ్ ఓ రామకృష్ణ, డీటీడీఏ శ్రీనివాస్, పీఆర్ ఈఈ మల్లయ్య, డిఆర్డీఏ నరసింహులు డీపీఓ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

సమరశీల పోరాటాలకు సన్నద్ధం కావాలి

- సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్



నవతెలంగాణ - వీపనగండ్ల

కేంద్ర ప్రభుత్వ రైతు, కార్మిక వ్యతిరేక విధానాలపై దేశవ్యాప్తంగా సమరశీల పోరాటాలకు సన్నద్ధం కావాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్ పిలుపునిచ్చారు. గురువారం సీపీఎం వీపనగండ్ల మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ 1991 ఫిబ్రవరి 22 న కామ్రేడ్ నరసింహను నక్సలైట్లు, పెత్తందారులతో కలిసి బాంబువేసి చంపారని, వారిని స్మరించు కుంటూ ఈ నెల 21న 32వ వర్ధంతి సభ వీపనగ ండ్లలో సాయంత్రం 4గంటలకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సభకు సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ హాజరవుతారని ప్రజలందరూ పాల్గొని సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చ డంలో పూర్తిగా విఫలమైందని అన్నారు. కనీస మద్దతు ధరల చట్టం చేయాలని, విద్యుత్ సవరణ బిల్లును ఉపసంహరించాలన్నారు. రైతులకు ఏకకాలంలో లక్ష రుణమాఫీ చేసి కొత్త రుణాలను ఇవ్వాలని కోరారు .పెండింగ్లో ఉన్న రైతు బంధును రైతులకు వెంటనే అందిం చాలని పేర్కొన్నారు. ధరణి తప్పిదాలను సరిచేసి సమస్యలను పరిష్కరిం చాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని పోడు రైతు లకు హక్కు పత్రాలు, కౌలు రైతులకు రుణ అర్హత కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్, సీపీఎం మండల కార్యదర్శి బాల్ రెడ్డి, నాయకులు మహబూబ్ బాషా, మురళీ, రామ చంద్రయ్యగౌడ్, బాలగౌడ్, సీహెచ్ వెంక టయ్య, నాగరాజ్, ఈశ్వర్, ఆశన్న, వెంకటేశ్వర్లు గౌడ్, రాముడు, నిరంజన్, వెంకటయ్య, వెంకట స్వామి, నవీన్ పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం

- కాంగ్రెస్ మాజీ అధికార ప్రతినిధి కే నాగరాజు గౌడ్



నవతెలంగాణ - అమరచింత

ఏఐసీసీ అధ్యక్షులు రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జూడో యాత్ర సారాంశాన్ని గడపగడపకు తీసుకువెళ్లాలని, మక్తల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలని కాంగ్రెస్ పార్టీ మాజీ అధికార ప్రతినిధి కె నాగరాజ్ గౌడ్, నారాయణపేట కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి వాకిటి శ్రీహరి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోలీస్ చంద్రశేఖర్ రెడ్డి లు అన్నారు. గురువారం అమరచింత మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు.. హత్ సే హత్ జూడో యాత్ర కార్యక్రమాల్లో వారు పాల్గొని మాట్లాడారు. పేద ప్రజల శ్రేయస్సు కోసం పనిచేసే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వస్తే రెండు లక్షల రుణమాఫీ, రూ.500లకే సిలిండర్ లను అందజేయనున్నట్లు వివరించారు. తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన హామీ లను అమలు చేయడంలో పూర్తిగా విఫల మైంద న్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలం బిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొడుతూ కాంగ్రెస్ పార్టీ పోరాడు తుందన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ యూత్ మండల అధ్యక్షునిగా శ్యామ్‌ను ఏకగ్రీ వంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి రాజా సింగ్ నాయక్ , నియోజకవర్గ యువ జన కాంగ్రెస్ అధ్యక్షులు తులసిరాజు, నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ మహంకాళి విష్ణు, అమరచింత ఆత్మకూరు మండలాల అధ్యక్షులు జుబేర్ అహ్మద్ ,పరమేశ్వర్, పట్టణ అధ్యక్షుడు అరుణ్ కుమార్, పట్టణ ఉపాధ్య క్షుడు ప్రకాశం, చెక్ యాప్ మండల అధ్యక్షుడు కేజీ మహేందర్ రెడ్డి, బీసీసెల్ మండల అధ్యక్షుడు పోసిరి గారి విష్ణు, తోఫిక్, నాగు నాయక్, హనుమ ంతు నాయక్ , కాంగ్రెస్ నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నిందితులను శిక్షించాలి : ఐద్వ జిల్లా కార్యదర్శి

ధరూర్ : మండలంలోని ముత్యాల తండా వాస్తవాలు తేల్చి అసలైన నిందితులను శిక్షించాలని, ముగ్గురు పిల్లలను ప్రభుత్వం ఆదుకోవాలని జిల్లా కార్యదర్శి ఏ నర్మదా అన్నారు. ఐద్వ అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం బృందం ఈ రోజు పుణిత్యాల తండాకు చేరుకొని అక్కడి వారి బంధువులతో మాట్లాడారు.జిల్లా కేంద్రంలోని రోజు రోజుకు మహిళలపై అత్యాచారాలు పెరిగిపోతున్నా యన్నారు. ఇందుకు నిదర్శనం పుణిత్యాల తండా లోని సంధ్య ఆత్మహత్య అని తండాలో వ్యవసాయ కూలీ పని చేసుకుంటూ జీవిస్తున్న సంధ్య సంవ త్సరం కిందట భర్త మృతి చెందినట్లు పేర్కొన్నారు. ముగ్గురు పిల్లలతో జీవనం కొనసాగిస్తున్న ఆమెపై కొందరు లైంగికంగా వేధింపులకు గురి చేస్తున్నారని, తట్టుకోలేకనే ఆత్మహత్య చేసుకుందని పేర్కొన్నారు. దీంతో ఆమె పిల్లలు ముగ్గురు అనాథలుగా మిగిలిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆమె ఆత్మహత్య పై అనేక ఉదంతాలు గ్రామంలో వినిపిస్తున్నాయని వాపోయారు. ఈ ఆత్మహత్య విష యమై సమగ్ర విచారణ జరిపి ఆమె మొబైల్ ను స్వాధీనం చేసుకున్నారు. వాటిలో ఉన్న ఆధారాలను బయటపెట్టి వాటి ఆధారంగా నిందితులను కఠినంగాశిక్షించాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకో వాలని కోరారు. ముగ్గురు పిల్లలను ప్రభుత్వం ఆదుకోవాలని జిల్లా కార్యదర్శి లతో పాటు అంజనమ్మలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలకు పాల్పడితే చర్యలు : వీ రజిని

వనపర్తి : బాల్య వివాహాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి వీ రజిని హెచ్చరించారు. గురువారం జిల్లా కేంద్రంలోని బ్రిలియంట్ గ్రామర్ హైస్కూల్లో చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలికలకు 18 సంవత్సరాలు బాలురకు 21 సంవత్సరాలు నిండకుండానే వివాహాలు చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే మైనర్‌లు కూడా వాహనాలను నడపరాదని వారి చేత ప్రతిజ్ఞ చేయించారు. ప్రతి న్యాయస్థానంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఉంటుందని అన్నారు. మహిళలు పిల్లలు ఎస్సీ ఎస్టీ ఆర్థికంగా వెనుకబడిన విపత్తులకు గురైన వారిని ఉచిత న్యాయ సేవలను ద్వారా అందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు సంతోష్ కుమార్, వెంకటేష్, పరుశురాం, దయానంద్, నితిన్, రాఘవేందర్ అశోక్ బాలకృష్ణ కిషన్, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల సామర్థ్యాలను పెంచాలి



వీపనగండ్ల : విద్యార్థుల సామర్థ్యాలను పెంచాలని ఎంఈఓ లక్ష్మణ్ నాయక్ , ఎంపీడీవో కథలప్ప సూచించారు. గురువారం మండలంలోని కలవరాల పాఠశాలను, వీపనగండ్లలోని ఎంఆర్పీ పీఎస్ పాఠశాలను సందర్శించారు. తొలిమెట్టులో భాగంగా భాష గణిత సామర్థ్యాలతో నాలుగో తరగతి విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణితంలో స్థాన విలువలు ఏ విద్యార్థి అయితే వెనుకబడి ఉన్నారో ఆ విద్యార్థి పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. కలవరల్ల పాఠశాలలో మనబడి పనులు పూర్తి చేయాలని సర్పంచ్ రఘునాథ్ రెడ్డిని సూచించారు. కార్యక్రమంలో పాఠశాలలో ప్రధా నోపాధ్యాయులు శ్రీనివాసులు, సుజాత, నాగేశ్వరమ్మ, ఉపాధ్యాయులు సత్యనారాయణ, శిరీష, రాజేష్, స్వప్న, రాధా పాల్గొన్నారు.

తెల్లరాళ్లపల్లి తండాలో గ్రామసభ



పానగల్ : పాన్‌గల్ మండలం తెల్లరాళ్లపల్లితండా గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ శాంతమ్మ అధ్యక్షతన గురు వారం గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగామహిళలు, బాలల అంశంపై గ్రామ సభలో రెండు గంటల పాటు చర్చించారు. ఈ అంశాలపై గ్రామ ప్రజలు, మహిళలకు అవగాహన కల్పించారు. సమాజంలో స్త్రీల పాత్ర చాలా గొప్పది అన్నారు. మహిళల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సూచించారు. 14 సంవత్సరాలు లోపు ఉన్న బాలలు చదువు మానేసి వారిని బడిలో చేర్పించాలని అన్నారు. బాలలతో పనులు చెయించిన వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు . గ్రామా భివృద్ధి, పారిశుద్ధ్య విషయాల్లో ప్రజలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో గ్రామకార్యదర్శి నర్మదా, ఉపసర్పంచ్ బుజ్జమ్మ, వార్డు సభ్యులు, మహిళా సంఘం అధ్యక్షురాలు చిట్టెమ్మ తదితరులు పాల్గొన్నారు.

గుర్తుతెలియని వాహనం ఢీకొని..వ్యక్తి మృతి

కొత్తకోట : గుర్తుతెలియని వాహనం ఢీకొని.. వ్యక్తి మృతి చెందిన సంఘటన కొత్తకోట మండలం ముమ్మలపల్లి గ్రామంలో 44 వ జాతీయ రహదారిపై తెల్లవారుజామున చోటుచేసుకుంది. మృతి చెందిన వ్యక్తిపై వాహనాలు వెళ్లడంతోదేహం పూర్తిగా చితికిపోయింది. దీంతో గుర్తుపెట్టలేనంతగా మృతదేహం దెబ్బతింది. మృతునికి మతిస్థిమితం లేదని రోడ్‌పై భిక్షాటన చేస్తూ జీవనం సాగిస్తున్నాడని పోలీసులు , స్థానికులు తెలిపారు. కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

డంపింగ్ యార్డ్‌కు మంటలు

నవతెలంగాణ- అమరచింత

మున్సిపాలిటీ కేంద్రంలోని విద్యుత్ సబ్ స్టేషన్ 33/11కేవీ వద్ద ఉన్న డంపింగ్‌యార్డ్‌ను గుర్తుతెలియని వ్యక్తులు తగలబెట్టారు. గురువారం ఈ సమాచారాన్ని తెలుసుకున్న మున్సిపల్ అధికారులు తక్షణమే అగ్నిమాపక దళానికి ఫోన్ ద్వారా సమాచారం అందించారు. దీంతో అగ్నిమాపకదళ సిబ్బంది హుటాహుటీన సంఘటన స్థలానికి చేరుకొని డంపింగ్‌యార్డ్‌లో చెల్లరేగుతున్న మంటలను అదుపులోకి తీసుకువచ్చినట్లు మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ ఖాజా తెలిపారు.

నేడు వినూత్నంగా సీఎం జన్మదిన వేడుకలు

వనపర్తి : సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను వినూత్నంగా నిర్వహించేందుకు వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డు సిద్ధమైంది. మంత్రి నిరంజన్‌రెడ్డి ఆధ్వర్యంలో రైతు బాంధవుడికి జన్మదిన శుభాకాంక్షలు పేరుతో 25 అడుగుల పొడవు, 60 అడుగుల వెడల్పు కేసీఆర్ చిత్రపటాన్ని వేరుశెనగ, ఉల్వలు, ఉప్పు, రంగులతో రూపొందించారు. శుక్రవారం వనపర్తి మార్కెట్ యార్డులో రైతులతో పెద్ద ఎత్తున జన్మదిన వేడుకలు నిర్వహించనున్నారు.

నవతెలంగాణ



నాగర్‌కర్నూలు

3

శుక్రవారం 17 ఫిబ్రవరి 2023

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



నవతెలంగాణ - తిమ్మాజీపేట

తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి అవగాహన కల్పించాలని బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు పి స్వామి అన్నారు. గురువారం మండలంలోని బుద్ధసముద్రంలో ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి ఆదేశానుసారం క్లస్టర్‌స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించి పార్టీప్రతకోసం కృషి చేయాలన్నారు. దీంతోపాటు గ్రామంలో ఉండే ప్రజాప్రతినిధులు టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు కలిసకట్టుగా కృషి చేయాలన్నారు. ఎమ్మెల్యే తీసుకువచ్చిన ఎస్‌డీఎఫ్ నిధులు రూ. 20 లక్షలు సీసీరోడ్లు నిర్మించేందుకు మంజూరు చేయించారని తెలిపారు. ఈ పనులను కార్యకర్తలందరూ కలిసికట్టుగా చేసుకోవాలన్నారు. అలాగే మూడు లక్షలు జెడ్పీటీసీ నిధుల నుంచి మంజూరయ్యాయని తెలిపారు. నేడు సీఎం కేసీఆర్ పుట్టినరోజూ ఘనంగా నిర్వహించుకోవాలని పార్టీ కార్యకర్తలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బాలయ్య బీఆర్ఎస్ నాయకులు శివలింగం, మోహన్, చంద్రశేఖర్‌రావు, ఈశ్వర్, బొందులయ్య, గ్రామ కమిటీ అధ్యక్షుడు బాలరాజు, వెంకటేష్, విజయ్‌కుమార్, శంకర్, కృష్ణయ్య, మల్లేష్, ఎం బాలయ్య, నాగరాజ్, జాన్, రమేష్ తదితరులు ఉన్నారు.

మహా యజ్ఞానికి బీఆర్ఎస్ శ్రేణులకు ఆహ్వానం

నవ తెలంగాణ - అచ్చంపేట రూరల్



17న బల్మూర్ మండలపరిధిలోని జినుకుంట కానకాల మైసమ్మ ఆలయ ఆవరణలో నిర్వహించే మహాయజ్ఞానికి నియోజక వర్గంలోని పార్టీశ్రేణులు, ప్ర జా ప్రతినిధులు, కార్యకర్తలందరూ విధిగా హాజరై యజ్ఞాన్ని విజయవంతం చేయాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వలబాలరాజు గురువారం ఒక ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ఉద్యమ వీరుడు, కొట్లాడి సాధించిన తెలంగాణ కారణజన్ముడు, అపర భగీరథుడైన సీఎం కేసీఆర్ జన్మదినం సందర్భంగా బల్మూర్ మండలం జినుకుంట శ్రీ కనకాల మైసమ్మ ఆలయ ఆవరణలో శుక్రవారం ఉదయం 6:00 గంటల నుంచి 8:00 గంటల వరకు నిర్వహించే మహాయజ్ఞం కార్యక్రమానికి నియోజకవర్గంలోని అన్నిమండలాల ఎంపీపీలు, జెడ్పీటీసీలు, పీఏసీఎస్ చైర్మన్‌లు, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు, మార్కెట్ కమిటీ చైర్మన్, సింగిల్ విండో డైరెక్టర్లు, కో-ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ చైర్మన్‌కౌన్సిలర్లు, అన్నిగ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డుమెంబర్లు పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా ఆహ్వానిస్తున్నామని తెలిపారు.

నర్సరీని పరిశీలించిన ఎంపీపీ



నవతెలంగాణ- కోడేరు

మండల పరిధిలోని కొండ్రావుపల్లిలో గురువారం నర్సరీని ఎంపీపీ కొండరాధాసుధాకర్‌రెడ్డి పరిశీలించారు. ప్రభుత్వ సూచనలమేరకు నర్సరీ మొక్కలను అందుబాటులో ఉంచేవిధంగా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ లక్ష్యాను గుణంగా నర్సరీ మొక్కలను పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శిరమేష్, ఫీల్డ్ అసిస్టెంట్ కురుమయ్య ఉన్నారు.

నక్కల బండ రోడ్డు ఏర్పాటు పరిశీలన



నవతెలంగాణ- తెలకపల్లి

రైతుల పంట పొలాలకు వెళ్లేందుకు రైతుల కోరిక మేరకు నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే మర్రిజనార్ధన్ రెడ్డి ఆదేశంతో గురువారం మండల కేంద్రంలోని నక్కల బండ రోడ్డు ఏర్పాటు కోసం ఏఈ మల్లారెడ్డితో కలిసి పరిశీలించినట్లు ఎంపీపీ కొమ్ము మధు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం రైతుల, పేదప్రజల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తుందని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సహకారాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ భారీగారి లక్ష్మమ్మ, వార్డు సభ్యులు సాయిరాం, టిఆర్ఎస్ మండల యువ నాయకులు భారీగారి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత



నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

మండలంలోని దేదినేనిపల్లిలో నిర్మిస్తున్న బీరప్ప, ఎల్లమ్మ ఆలయ నిర్మాణానికి టీపీసీసీ సభ్యులు చింతలపల్లి జగదీశ్వరరావు ఆదేశాలమేరకు గుడి నిర్వాహకులకు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి స్థానిక సర్పంచ్ కస్తూలరజిత గురువారం పదివేలు ఆర్థిక సాయాన్ని అందజేశారు. అదేవిధంగా మండలంలో నారాయణపల్లిలో ఇటీవల మరణించిన సర్పంచ్ తమ్ముడు మరణించగా కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి పదివేలు ఆర్థిక సాయంగా అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొండల్ రావు, ఆదిరాల గ్రామం కాంగ్రెస్ అధ్యక్షుడు మొలకలపల్లి రామస్వామి, కృష్ణారెడ్డి, ఎత్తం రాజు తదితరులు పాల్గొన్నారు.

శివస్వాముల ఇరుముడిలో తాసిల్దార్

వంగూరు : మండలంలోని వెంకటాపూర్‌లో శివస్వాముల ఇరుముడి కార్యక్రమంలో తాసిల్దార్ రాజు నాయక్ పాల్గొనిప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శివస్వాముల ఆధ్వర్యంలో తాసిల్దార్ రాజునాయక్‌కు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప తాసిల్దార్ భీష్మనాయక్, నర్సిరెడ్డి, తిరుపతిరెడ్డి, శివస్వాములు, గ్రామపెద్దలు తదితరులు ఉన్నారు.



జర్నలిస్టులపై దాడులు చేస్తే పీడీయాక్ట్ కేసునమోదు చేయాలి

- దళిత జర్నలిస్టుల ఫోరం జిల్లా అధ్యక్షుడు పి.వెంకటస్వామి



నవతెలంగాణ -కందనూలు

వృత్తి నిర్వహణలో భాగంగా అవినీతి, అక్రమాల, భూ కబ్జాల వంటి వార్తలు రాస్తున్న వర్కింగ్ జర్నలిస్టులపై బెదిరింపులు, దాడులుచేసే వారిపై పీడీయాక్ట్ కింద కేసులు నమోదుచేసి కఠినంగా శిక్షించాలని దళితజర్నలిస్టుల ఫోరం జిల్లాఅధ్యక్షుడు పంగిడిచెరువు వెంకటస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లాకేంద్రంలోని ఆ సంఘం కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. అదిలాబాద్ జిల్లా ఇచ్చోడలో అక్రమవెంచర్లపై వార్తలు రాసిన సయ్యద్‌ఖమర్ అనే జర్నలిస్టుపై దాడిచేసిన నిమ్మల ప్రీతంరెడ్డిపై కఠినచర్యలు తీసుకోవాలన్నారు. తెలంగాణలో గతసంవత్సర కాలంగా అక్రమార్కులు టార్గెట్ చేస్తూ వర్కింగ్ జర్నలిస్టులపై దాడులు చేస్తుంటే రక్షణ కల్పించాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చోద్యం చూస్తున్నాయని విమర్శించారు. ప్రభు త్వాలు జర్నలిస్టుల రక్షణకు చర్యలు తీసుకోకుంటే కలిసొచ్చే జర్నలిస్ట్ సంఘాలతో ఐక్య కార్యాచరణ కమిటీ ఏర్పాటు చేసి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

కంటి అద్దాలు అందేవిధంగా చర్యలు తీసుకోవాలి

- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారి



నవ తెలంగాణ -కందనూలు

కంటి వెలుగు కార్యక్రమంలో గుర్తించిన ప్రిస్క్రిప్షన్ కంటి అద్దాలు ఎవరి అద్దాలు వారికే అందే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారి సూచించారు. గురువారం మధ్యాహ్నం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కంటివెలుగు, డబుల్‌బెడ్రూం పోడుపట్టాలు, ప్రొఫార్మా- తెలంగాణాకు హరితహారంపై కలెక్టర్ల తోసమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రెండో విడత కంటివెలుగు కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతున్నాయని, అన్ని జిల్లాలో బాగా జరుగుతున్నాయని సంతృప్తి వ్యక్తంచేశారు. ప్రెస్క్రిప్షన్ కంటిఅద్దాలు ఆన్లైన్‌లో నమోదు చేసిన విధంగా తయారుచేసి ఆయా జిల్లాలకు పంపించే ప్రక్రియ ప్రారంభమైందన్నారు. వచ్చిన కంటిఅద్దాలు ఎవరి అద్దాలు వారికే ఇచ్చేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. క్వాలిటీ కంట్రోల్ టీంలు ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ మౌళిక సదుపాయాల విషయాంలో రాజీపడకుండా చూసుకోవాలన్నారు. మున్సిపాలిటీ పరిధిలో డబుల్‌బెడ్రూం ఇళ్ల లబ్ధిదారులను గుర్తించి వారి వివరాలు కేంద్ర ప్రభుత్వ ఆన్లైన్‌పోర్టల్‌లో నమోదుచేసే ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. లబ్ధిదారులను ఎంపిక చేసి పోర్టల్‌లో నమోదుచేసే ప్రక్రియ ఈ నెల 26లోపు పూర్తి కావాలని సూచించారు. పోడుపట్టాల జారీ విషయంలో మాట్లాడుతూ.. అర్హులైన వారి పట్టాపాస్‌బుక్‌కోసం అన్ని పరిశీలన ప్రక్రియ పూర్తిచేసి పాస్ పుస్తకాల ముద్రణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. వచ్చే హరితహారంలో ఏ గ్రామ పంచాయతీకి సంబంధించి ఆ గ్రామ పంచాయతీ నర్సరీల నుంచి మొక్కలు తీసుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. నర్సరీల్లో మొక్కలు బాగా పెరిగేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్డు ఎవెన్యూప్లాంటేషన్ మొక్కలు పొడవైనవి ఉండే విధంగా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ పి ఉద య్ కుమార్ మాట్లాడుతూ.. జిల్లాలో కంటివెలుగు కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ఇప్పటివరకు 1,51,033 మంది పరీక్షలు చేయించుకున్నారని, 17,957మందికి దగ్గర చూపు అద్దాలను అందించామని, ప్రిస్క్రిప్షన్ అద్దాలు జిల్లాకు 14,050 వచ్చిందని, ఇప్పటివరకు 326 మందికి ఎవరి దూరపు చూపు అద్దాలు వారికి పంపిణీ చేసినట్లు తెలిపారు. ప్రొఫార్మ -1 ప్రకారం మున్సిపాలిటీ, గ్రామ పంచాయతీల్లోని నాన్‌అగ్రికల్చర్ ప్రాపర్టీ వివరాలు సేకరిస్తున్నట్లు తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్లు మను చౌదరి, మోతీలాల్, జిల్లా అటవీ శాఖ అధికారి రోహిత్‌గోపిడి, జిల్లా వైద్యఅధికారి సుధాకర్‌లాల్, డీఆర్డీవో నర్సింగరావు, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి అనిల్‌ప్రకాష్, అసిస్టెంట్ డీటీడబ్ల్యూ కమలాకర్‌రెడ్డి, ఆర్డీవోలు నాగలక్ష్మి, రాజేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలను నట్టేట ముంచుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

- మాజీ మంత్రి నాగం జనార్దన్ రెడ్డి

నవతెలంగాణ- తెలకపల్లి

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల పరిపాలన తీరు ప్రజలను నట్టేట ముంచుతున్నారని మాజీ మంత్రి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నాగం జనార్దన్ రెడ్డి అన్నారు గురు వారం మండల పరిధిలోని గౌతంపల్లిలో, హాథ్‌సే హాథ్‌జోడోయాత్ర సందర్భంగా గ్రామానికి చేరుకున్న ఆయన కాంగ్రెస్ నాయకులకు గ్రామంలోని ప్రజలు, డోలు చప్పుడులతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ జెండా ఆవిష్కరణ చేపట్టి వారు గౌతంపల్లి గ్రామ ప్రజలతో మమేకమై మాట్లాడుతూ.. 2001వసంవత్సరంలో గౌతమ్‌పల్లి గ్రామ ప్రజలకు ప్రతి ఒక్కరికీ ఇళ్ల స్థలాలను, గ్రామానికి రోడ్డుసౌకర్యాన్ని, తదితర సంక్షేమ ఫలాలను అందించామన్నారు. గౌతంపల్లి గ్రామ ప్రజలను గ్రామాన్ని అక్కున చేర్చుకొని గ్రామ అభివృద్ధిని తన అభివృద్ధిగా మలిచిన రోజులను గుర్తు చేశారు. గ్రామంలోని ప్రజలకు సీలింగ్ భూములను 70ఎకరాలకు పైగా పంచినట్లు తెలిపారు. గ్రామంలోని ప్రజలకు ఇళ్లస్థలాలతోపాటు గృహనిర్మాణాలను వందకు పైగానే నిర్మించినట్లు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, పేదలను నట్టేటముంచుతున్నారని, రేపు జరగబోయే ఎలక్షన్లలో కాంగ్రెస్‌ని భారీ మెజారిటీతో గెలిపించి ఇందిరమ్మ రాజ్యాన్ని మళ్ల మనం తెచ్చుకోవాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ప్రస్తుత ప్రభుత్వాల తీరుతో వంట గ్యాస్, పప్పు, చింతపండు నిత్యవసర సరుకులను ఆకాశానికి తాకే విధంగా పెంచుకుంటూపోతే, డిజిల్, పెట్రోల్ రేట్లను సామాన్యులు వినియోగిం చుకో లేనంత విధంగా పెంచడం జరిగిందని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న తీరును మనం తిప్పికొట్టి రేపు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఇటు రాష్ట్రంలో అటు కేంద్రంలో తెచ్చుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. రేపు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే వంటగ్యాస్ కేవలం 500 రూపాయలకే, తక్షణమే రుణమాఫీ, 57ఏళ్ల నిండిన ప్రతి వ్యక్తికి పింఛన్, నిరు ద్యోగభృతి తదితర సంక్షేమ పథకాలను అమలు చేపడుతుందన్నారు. ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు నాగం శశిధర్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి అర్థం రవి, టీపీసీసీ సభ్యు లు, డీసీసీ సభ్యులు, జెడ్పీటీసీ సుమిత్ర, మండల అధ్యక్షుడు వెంకటయ్యగౌడ్, సీనియర్ నాయకులు మాజీ ఉపసర్పంచ్ బాలగౌడ్, ఎంపీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీమంత్రి నాగం జనార్దన్ రెడ్డి

'పది'లో అత్యుత్తమ ఫలితాలు సాధించాలి

- జిల్లా విద్యాధికారి గోవిందరాజులు



నవతెలంగాణ- తెలకపల్లి

ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పదవ తరగతిలో అత్యుత్తమ ఫలితాలు సాధించేవిధంగా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాధికారి గోవిందరాజులు సూచించారు. గురువారం మండల పరిధిలోని ఆలేరు, పెద్దూరు, గట్టు, రాయిపాకుల ఉన్నత, పాఠశాలలు వారు ఆకస్మికంగా తనిఖీచేశారు. ఈ సందర్భంగా ప్రాథమిక పాఠశాలలో కొనసాగుతున్న మనఊరు -మనబడి పనులను పరిశీలించి అనంతరం పాఠశాలల ఉపాధ్యాయులతో పనుల పురోగతిపై ఇంజనీరింగ్ అధికారులతో మాట్లాడి పనులను వేగంపెంచాలన్నారు రానున్న పదోతరగతి పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేయాలని ప్రతిరోజూ ఉదయం సాయంత్రం వేళల్లో ప్రత్యేక తరగతులకు హాజరయ్యే విద్యార్థులకు అల్పాహారాన్ని అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

తొలి మెట్టు అమలుతీరును పరిశీలించిన రాష్ట్ర పర్యవేక్షణ బృందం

నవ తెలంగాణ- పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని చంద్రకల్, ముష్టిపల్లి, మండలంలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను రాష్ట్ర పర్యవేక్షణ బృందం సభ్యులు చంద్రశేఖర్, జగదీశ్వర్ రెడ్డిలు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులను పరీక్షలకు సన్నద్ధం చేయాలని, వారికి ప్రత్యేక తరగతులను నిర్వహించాలని, ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్న సమయంలో స్నాక్స్ ను అందించాలని, అదేవిధంగా విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహించాలని వారు ఉపాధ్యాయులకు సూచించారు. అదేవిధంగా ఉపాధ్యాయులకు విద్యార్థుల చదువు పట్ల ఆసక్తిని పెంచేవిధంగా క్రమశిక్షణతో మెలిగే విధంగా అన్ని అవసరమైన వసతులను కల్పించాలని వారు సూచించారు. ఈ సమా వేశంలో జిల్లా డీసీఈ బి సెక్రెటరీ, అసిస్టెంట్ కమిషనర్ రాజశేఖర్‌రావు జిల్లా సెక్టోరల్ అధికారి భరపటి వెంకటయ్య తదితరులు ఉన్నారు.



బుడగ జంగాలకు దళితబంధు ఇవ్వాలి: కేవీపీఎస్



నవతెలంగాణ- కందనూలు

బుడగ జంగాలకు దళితబంధుతోపాటు ప్రభుత్వ పథకాలు ఇవ్వాలని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు అంతటి కాశన్న డిమాండ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని కేవీపీఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన తెలిపారు. ఈ కార్యక్రమాన్ని నిర్దేశించి ఆయన మాట్లాడుతూ.. బుడుగజంగాలకు దళితబంధ ఇవ్వాలని, కేటాయించిన దళిత బంధు 17700 నిధులను వెంటనే విడుదలచేసి రెండోవిడత ప్రారంభించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నియోజకవర్గానికి 1500 యూనిట్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ ప్రభుత్వం దళిత బంధు 2021 జులై27న రాష్ట్రంలోని 18లక్షల దళితకుటుంబాలకు దళితబంధు ఇస్తామని, నియోజవర్గానికి మొదటి విడతస్థాయిలో వందమందికి ఇవ్వడంతో అవికూడా రహస్యంగా ఎమ్మెల్యేలు, మంత్రులు రహస్యంగా అధికార పార్టీ కార్యకర్తలకు పంచి పెడుతున్నారని విమర్శించారు. ఎంపిక బాధ్యత కలెక్టర్, అధికారులకు అప్పగించాలని డిమాండ్ చేశారు. దళితులకు మూడెకరాల భూమి, డబుల్ బెడ్రూం ఇండ్లు పెండింగ్‌లో ఉన్న ఎస్సీకార్పొరేషన్ రుణాలు వెంటనే ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ సీనియర్ నాయకులు కేతపల్లి సత్యనారాయణ, కృష్ణ, రామాంజనేయులు, మహేష్, హరికృష్ణ, శేఖర్, వెంకట్‌రాములు, శివకృష్ణ, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ కోతలపై కాంగ్రెస్ ఆధ్వర్యంలో ధర్నా..



నవతెలంగాణ -అచ్చంపేట

అసెంబ్లీలో సాక్షిగా ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు అబద్దాలు మాట్లాడుతున్నారని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ వంశీ కృష్ణ అన్నారు. గురువారం పట్టణంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నాచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.. రైతులకు 24గంటలు సరఫరా చేస్తున్నామంటూ ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటుంది కానీ నిరంతర కరెంటు కొతలతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదనవ్యక్తం చేశారు. 20 గంటలు అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని, ఏ సమయంలో సరఫరా చేస్తున్నారో రైతులకు సమాచారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ పొలాల్లో వేరుశనగ పంటలు చేతికివచ్చిన చివరి సమయంలో విద్యుత్ కొతలతో అవస్థలు పడుతున్నారని ఆవేదనవ్యక్తం చేశారు. విద్యుత్ చార్జీలు పేరుతో రైతులను, ప్రజలను ఇబ్బందులు గురి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నర్సయ్యయాదవ్, గోపాల్ రెడ్డి, వెంకట్‌రెడ్డి, గార్లపాటి సుదర్శన్, అనంతా రెడ్డి, శ్రీనివాసులు, గౌరి శంకర్, రామబాథం, రామనాథం ఉన్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి జూపల్లి



నవతెలంగాణ -పెద్దకొత్తపల్లి

మండల కేంద్రానికి చెందిన గడ్డం మల్లేష్ భార్యగడ్డం శ్యామల ఆదివారం యాక్సిడెంట్‌లో కాలు విరిగిపోగా విషయం తెలిసిన మాజీ జూపల్లి మంత్రి కృష్ణారావు, ఎంపీపీ సూర్య ప్రతాప్‌గౌడ్, స్థానిక సర్పంచ్ ఆదేర్ల వెంకటేశ్వర్‌రెడ్డిలు గురువారం బాధితుడి ఇంటికి వెళ్లి కుటుంబాన్ని పరామర్శించి, ప్రమాద విషయాలను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం చేయిస్తామని కుటుంబ సభ్యులకు హామీఇచ్చి, ప్రస్తుత ఖర్చుల నిమిత్తం 3వేలు సాయంగా అందజేశారు. వారితోపాటు వెన్నచర్ల ఎంపీటీసీ రవికుమార్, వార్డుమెంబర్ గడ్డి కోవులఎల్లయ్య, వెంకట్‌రెడ్డి, బొల్లెవిష్ణు, వెంకటస్వామి, ఆంజనేయులు, శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

రక్షిత మహిళా సొసైటీ సేవలు ఆదర్శనీయం

- శివస్వాములకు పండ్లు, మజ్జిగ అందజేత
- మున్సిపల్ చైర్మన్ ఎడ్ల నర్సింహాగౌడ్



నవ తెలంగాణ - అచ్చంపేట రూరల్

అచ్చంపేట పట్టణ రక్షిత మహిళా సొసైటీ సభ్యుల సేవలు అందరికి ఆదర్శనీయం కావాలని మున్సిపల్ చైర్మన్‌ఎడ్ల నర్సింహాగౌడ్ కోరారు. గురువారం పట్టణంలోని రాజీవ్ చౌరస్తాలో రక్షిత మహిళా సొసైటీ సభ్యులు మహాశివరాత్రి సందర్భంగా మాలాధారణ వేసి సూధూర ప్రాంతాల నుంచి కాలినడకన శ్రీశైలానికి వెళ్తున్న శివస్వాములకు ఉచితంగా పండ్లు, మజ్జిగ, తాగునీటి పంపిణీ శిబిరానికి వచ్చి స్వాములకు సేవచేశారు. ఈ కార్యక్రమంలో రక్షిత మహిళా సొసైటీ అధ్యక్షురాలు చేపూరి జయమ్మ, సొసైటీ సభ్యులు, శివస్వాములు, ప్రజలు పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందన



నవతెలంగాన- వంగూరు

మండలంలో ప్రభుత్వ పాఠశాలలో గతనాలుగు రోజుల కిందట కల్వాలంబ మాతా యూత్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించగా రంగాపూర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు మొదటి బహుమతి గెలుపొందడంతో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ.. క్రీడలతో మానసిక శరీరక దారుఢ్యానికి ఎంతగానో ఉపయోగపడతాయని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జంగయ్య, పీఈటీ వరలక్ష్మి తదితరులు ఉన్నారు.

ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా జర్నలిస్టులు

- శృతిలయ కల్చరల్ అకాడమీ చైర్మన్ దార్ల చిత్తరంజన్ దాస్

నవ తెలంగాణ- వెల్దండ

ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేసే జర్నలిస్టులు సామాజిక సేవకులని శృతిలయ కల్చరల్ అకాడమీ చైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ సభ్యుడు దార్ల చిత్తరంజన్ దాస్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఇటీవల నూతనంగా ఏర్పాటైన ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు నాగరాజుగౌడ్, ప్రధాన కార్యదర్శి పూరి రమేష్‌తోపాటు సభ్యులను శాలువలతో సన్మానించి అభినందించారు. సమాజ అభివృద్ధి కోసం జర్నలిస్టులు చేయిస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు పురుషోత్తం రెడ్డి, రాజయ్య, నూకం శ్రీనివాసు, గంగాదారి మల్లేష్, మంగలి శెట్టి మల్లేష్, వాసవీ క్లబ్ సభ్యుడు రాఘవేందర్ తదితరులు ఉన్నారు.



సీఎం సహాయనిధి చెక్కు అందజేత



నవతలంగాణ- ధరూర్

జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ధరూర్‌మండలం చింతరేవుల గ్రామానికి చెందిన లబ్ధిదారులు గోవిందమ్మ చికిత్సనిమిత్తం సీఎం సహాయనిధి నుంచి మంజూరైన రూ.14 వేల చెక్కును ఎమ్మెల్యే బండ్లకృష్ణమోహన్‌రెడ్డి చేతులమీదుగా బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు ప్రభాకర్‌గౌడ్, చక్రధర్‌రావు, వెంకటన్నగౌడ్, గోవిందు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ లేఅవుట్ పై చర్యలు తీసుకోవాలి

• అచ్చంపేట బీజేపీ నేత దేవని సతీష్ మాదిగ



నవతెలంగాణ - ఊరుకొండ

మండలంలోని సర్వే నెంబర్‌లు 402, 403, 410 దళితుల భూమిలో అక్రమంగా లేఅవుట్ చేసి అమ్ముకుంటున్న బీఆర్‌ఎస్ నాయకులపై చర్యలు తీసుకోవాలని.. దళితుల భూమి దళితులకు చెందేలా, దళితులకు న్యాయం జరిగేలా చూడాలని అచ్చంపేట బీజేపీ నేత దేవనిసతీష్ మాదిగ డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ జాకీర్ అలీని కలిసి అట్టి భూమిపై తక్షణమే చర్యలు తీసుకోవా లని కోరా రు. అక్రమాలపై ప్రశ్నించిన ఓబీసీ మోర్చ జిల్లా అధ్యక్షుడు నిరంజన్‌గౌడ్‌పై దాడి జరిగి నెలరోజులు కావస్తున్న ఏలాంటి చర్యలు చేపట్టకపోవడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. దళితుల భూమి దళితులకే చెందే విధంగా భారతీయ జనతాపార్టీ పోరాటం చేస్తుందని.. అందులో భాగంగానే తాసిల్దార్ జాకీర్ అలీని కలిసి వివరించడం జరిగిందని పేర్కొన్నారు.

వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



నవతెలంగాణ- గట్టు

మండల పరిధిలోని వివిధగ్రామంలోని వివాహ వేడుకలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి వధూవరులకు కానుకను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ జంబు రామన్‌గౌడ్, వ్యవసాయ మార్కెట్‌యార్డ్ చైర్మన్ శ్రీధర్‌గౌడ్, కౌన్సిలర్స్‌నాగిరెడ్డి, నరహరి, శ్రీనివాసులు, మండల అధ్యక్షుడు రామకృష్ణ రెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు అజయ్, గద్వాల తిమ్మప్ప, బజారి, రాము, నాసిర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ధరూర్ : జిల్లా కేంద్రంలోని గురువారం కేఎస్, ఫంక్షన్‌హాల్ జరిగన వివాహవేడుకల్లో ఎమ్మెల్యే బండ్ల పాల్గొని నూతన వధూవరులకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు. అనంతరం నామకరణ మహోత్సవంలో చిన్నారికి అక్షింతలు వేసి ఆశీర్వదించారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీధర్‌గౌడ్, కౌన్సిలర్స్ నాగిరెడ్డి, నరహరి, శ్రీనివాసులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి ఆర్థిక సాయం

నవతెలంగాణ - ఊరుకొండ



ఊరుకొండ మండలం బొమ్మరాశిపల్లి లోని చెన్నయ్య గుట్ట పై ఉన్న శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయం అభివృద్ధి కోసం స్థానిక ఎంపీ టీసీ సభ్యులు కలిమిచర్ల గోపాల్ గుప్తా 20వేల విరాళం, రాంరెడ్డిపల్లి సర్పంచ్ శివరాణి హరీష్ పదివేల విరాళం బొమ్మరాశిపల్లి గ్రామ నాయకులు వెంకటేష్, శ్రీనివాస్ రెడ్డిలకు అందజేశారు.

నిర్లక్ష్యానికి గురవుతున్న విద్యారంగం

నవతెలంగాణ- ధరూర్

నిర్లక్ష్యానికి గురవుతున్న విద్యారంగం , ఉపాధ్యాయుల సంక్షేమ సమస్యల పరిష్కారం కొరకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరుతూ ఎమ్మెల్సీ ఎలక్షన్ లో భాగంగా జెడ్పీహెచ్‌ఎస్ దరూర్ నందు ప్రసంగిస్తున్న టాపస్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏ వి ఎస్ రెడ్డి కార్యక్రమంలో టాపస్ రాష్ట్ర అధ్యక్షులు హనుమంతురావుజోగులంబా జిల్లా అధ్యక్షులు మనోహర్ రెడ్డి ప్రధానకార్యదర్శి శ్రీధర్ రెడ్డి రాష్ట్ర కార్యదర్శి లు నరేష్ సర్ రవీందర్ రెడ్డి సర్, ప్రతాప్ రెడ్డి లు పాల్గొన్నారు

బురదజల్లే ప్రయత్నాలను ఎమ్మెల్యే మర్రి మానుకోవాలి

• మాజీ మంత్రి నాగం జనార్దన్ రెడ్డి

నవ తెలంగాణ- కందనూలు

సామూహిక వివాహాలను స్థానిక ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి రాజకీయ లబ్ధి కోసం వాడుకోవడమే కాకుండా మైనర్లకు వివాహం చేస్తే తనపై నాగం జనార్దన్ రెడ్డి కేసు వేస్తాడని పేర్కొంటూ బురదజల్లే ప్రయత్నం చేస్తున్నాడని మాజీ మంత్రి నాగం జనార్దన్ రెడ్డి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తమ కుటుంబం ఎవరి పెళ్లిలకు వెళ్లిన ఆర్థిక సహాయం చేస్తూ వస్తున్నామని ఏనాడు రాజకీయాలకు వాడుకోలేదన్నారు. ప్రభుత్వం ఇటీవల రైతుల మోటార్లకు ఆటో స్టాటర్లను తొలగించాలని తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే విరమిం చుకొని రైతులకు సహాయం అందించాలన్నారు. తమ పార్టీకి చెందిన నేతలపై హత్యాయత్నానికి పాల్పడిన టీఆర్‌ఎస్ నేతలపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేసినప్పటికీ పోలీసులు నామమాత్రంగా కేసులు నమోదు చేసి చేతులు దులుపుకున్నారని, సెక్షన్లను మార్చాలని కోరినప్పటికీ పట్టించుకోవడంలేదని పోలీసులు అధికార పార్టీకి బానిసలుగా పని చేయవద్దని అభిప్రాయ పడ్డారు. పాలమూరు, రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనులను ఆర్‌ఎస్‌ఆర్ ప్యాకేజీ పనులు నత్త నడకగా సాగడంతో కారుకొం డ గ్రామ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రభుత్వం వచ్చే ఎన్నికలలో ఓట్లు అడిగే హక్కు లేదని విరుచుకుపడ్డారు. తమ కుటుంబానికి సంబంధించిన భూమి విషయంలో జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేసిన కోర్టులో కేసులు నడు స్తున్న పట్టించుకోకుండా పక్క వ్యక్తికి ధరణిలో పొందుపరిచారని కలెక్టర్ల నిర్ణయంపై ఫిర్యాదు చేస్తానని అన్నారు. పోలీసులు అధికార పార్టీ చేసే ఫిర్యాదులను మాత్రం పట్టించుకోని అక్రమంగా పోలీస్ స్టేషన్ల చుట్టూ తిప్పు కుంటున్నారని విమర్శించారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు నాగం శశిధర్ రెడ్డి , జిల్లా ప్రధాన కార్యదర్శి అర్థం రవి, నాయకులు తిమ్మాజీపేట పాండు, నారాయణ గౌడ్, రాములు, అర్జునయ్య పాల్గొన్నారు.



అభివృద్ధి పనులను పరిశీలించిన అదనపు కలెక్టర్

నవ తెలంగాణ -ఊట్కూర్

మండల పరిధిలోని బిజ్వార్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను గురువారం జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్ పరిశీలించారు. ఎన్‌ఆర్‌జీఎస్ పథకం కింద గ్రామంలో జరుగుతున్న పనిప్రదేశం దగ్గర వెళ్లి కూలీలతో మాట్లాడి.. మాస్టర్ రోల్ పరిశీలించారు. నర్సరీలను, అంగన్వాడీ సెంటర్‌ను పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే మండల పరిషత్ కార్యాలయాన్ని తనిఖీచేసి రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కాళ్లప్ప, స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



కంటిఅద్దాలు అందేవిధంగా చర్యలు తీసుకోవాలి

• రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతకుమారి



నారాయణపేట టౌన్‌లో..



ధరూర్‌లో..

నవ తెలంగాణ -నారాయణపేట టౌన్

కంటి వెలుగు కార్యక్రమంలో గుర్తించిన ప్రిస్క్రిప్షన్ కంటి అద్దాలు ఎవరి అద్దాలు వారికే అందే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతకుమారి సూచించారు. గురువారం వీడియోకాన్ఫరెన్స్ ద్వారా కంటివెలుగు, డబుల్‌బెడ్రూం పోడు పట్టాలు, తెలంగాణకు హరితహారం పై జిల్లా కలెక్టర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నా కంటి వెలుగు కార్యక్రమం 2వ విడత విజయవంతంగా జరుగుతున్నాయని సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రిస్క్రిప్షన్ కంటి అద్దాలు ఆన్లైన్లో నమోదు చేసిన విధంగా తయారుచేసి ఆయా జిల్లాలకు పంపించే ప్రక్రియ ప్రారంభమైందని అన్నారు. మున్సిపాలిటీ పరిధిలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల లబ్ధిదారులను గుర్తించి వారి వివరాలు కేంద్ర ప్రభుత్వ ఆన్లైన్ పోర్టల్ లో నమోదు చేసే ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. లబ్ధిదారులను ఎంపిక చేసి పోర్టల్‌లో నమోదు చేసే ప్రక్రియ ఈనెల 26వ తేదీలోపు పూర్తి కావాలని సూచించారు. పోడు పట్టాల జారి విషయంలో మాట్లాడుతూ అరులైన వారి పట్టా పాస్ బుక్ కొరకు అన్ని పరిశీలన ప్రక్రియ పూర్తి చేసి పుస్తకాల ముద్రణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. వచ్చే హరితహారంలో ఏ గ్రామ పంచాయతీకి సంబంధించి ఆయా గ్రామ పంచాయతీ నర్సరీల నుండి మొక్కలు తీసుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పేట కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ జిల్లాలో కంటి వెలుగు కార్యక్రమం విజయవంతంగా నడుస్తున్నాయని తెలిపారు. గురువారం వరకు 57,128 మందికి కంటి పరీక్షలు నిర్వహించినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రిస్క్రిప్షన్ అద్దాలు జిల్లాకు ఇదివరకు 751 వచ్చినట్లు తెలిపారు. 454 మందికి ఎవరి అద్దాలు వారికే ఇవ్వడం జరిగిందన్నారు. జీవో 58, 59 ద్వారా ప్రభుత్వ భూమిని ఆక్రమించి ఇల్లు కట్టుకున్న అర్హులకు పట్టా సర్టిఫికెట్లు ఇచ్చే విధంగా ప్రణాళిక సిద్ధం చేయడం జరిగిందన్నారు. ప్రొఫార్మా 1 ప్రకారం మున్సిపాలిటీ పంచాయతీలలో శిఖం గ్రామకంఠం తదితర భూమిలోని నా న్ అగ్రికల్చర్ ప్రాపర్టీ వివరాలు సేకరించడం జరిగిందన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్, ఆర్డీవో రామచందర్ నాయక్, జిల్లా వైద్య అధికారి డాక్టర్ రామ్ మనోహర్‌రావు, అటవీ శాఖ అధికారిణి పాల్గొన్నారు.

ధరూర్ : నిర్దేశించిన ప్రభుత్వ లక్ష్యాలను సకాలంలో పూర్తి చేసే దిశగా అధికారులు కృషి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. గురువారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి కంటి వెలుగు, పోడు భూములు, 58, 59, 76, 118 ప్రభుత్వ జీవోల ప్రకారం చేయాల్సిన క్రమబద్ధీకరణ, తెలంగాణకు హరితహారం, రెండు పడక గదుల నిర్మాణాలపై జిల్లా కలెక్టర్‌లతో వీడియో సమావేశం నిర్వహించి సమీక్షించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. జిల్లాలకు కంటి వెలుగు ప్రిస్క్రిప్షన్ కళ్లద్దాల పంపిణీ జరుగుతుందని, వాటిని సదరు లబ్ధిదారులకు అందించిన తరువాత లబ్ధిదారుని ఫొటో వెబ్ సైట్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ.. కంటి వెలుగు కింద ఔట్ సోర్సింగ్ సిబ్బంది జీతాలు ఎప్పటి కప్పుడు అందించాలని, జిల్లాకు వచ్చిన ప్రిస్క్రిప్షన్ కళ్లద్దాలను ఏ.ఎన్.ఎం. ల వారీగా విభజించి లబ్ధిదారులకు పంపిణీ పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ వీడియో సమావేశంలో అదనపు కలెక్టర్ అపూర్వ్ చౌహాన్, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ శశికళ, డాక్టర్ సిద్ధప్ప, అసిస్టెంట్ డీఆర్‌డీవో నాగేంద్రం, సూపరింటెండెంట్ రాజు, అటవీ శాఖ అధికారి దేవరాజు, పవన్ తదితరులు పాల్గొన్నారు.

కాంప్లెక్స్ సమావేశాలను సద్వినియోగం చేసుకోండి



నవ తెలంగాణ -ఊట్కూర్

కాంప్లెక్స్ సమావేశాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ వెంకటయ్య అన్నారు. గురువారం మండలంలోని జీపీఎస్, ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ.. ఎఫ్ఎల్ఎన్ తొలి మెట్టులో మనం ఇంకా సాధించాల్సిన లక్ష్యం ఎంతో ఉందని ఉపాధ్యాయులు అందరూ సమిష్టి కృషితో ప్రయత్నం చేస్తే త్వరలోనే మెరుగైనస్థానంలో ఉంటామన్నారు. తొలిమెట్టుకు సంబంధించిన రిపోర్ట్స్ ఎప్పటికప్పుడు సంబంధిత వెబ్సైట్‌లో నమోదు చేయాలని సూచించారు. కాంప్లెక్స్ సమా వేశాలు పాఠశాలలో విద్యార్థుల మార్పుకు దిక్సూచిలా పనిచేయాలని, సమయం వృథా చేయకుండా ప్రతి సమావేశం నుంచి కొత్తది నేర్చుకొనే వెళ్దాం అని అన్నారు. అదేవిధంగా మన మండలాల లో కొనసాగుతున్న మన ఊరు మన బడి పనులు వీలైనంత త్వరగా నాణ్య తతో పూర్తి చేసి జిల్లాలో ఆదర్శవంత మైన పాఠశాల్లుగా ఏర్పాటు చేయాలన్నారు. అలాగేపాఠశాలలను పరిశీలించి మధ్యాహ్నభోజనంలో విద్యార్థులకు అందిస్తున్న మెనూను తూచ తప్పకుండా పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానో పాధ్యాయులు సురేష్, సెక్రెటరీ ఎం.లక్ష్మారెడ్డి, ఆర్పీ అనిత, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఇథనాల్ కంపెనీని రద్దుచేయాలని పాదయాత్ర



మరికల్: చిత్తనూరులో నిర్మిస్తున్న ఇథనాల్ కంపెనీ కార్పొరేట్ల అభివృద్ధి కోసం ప్రజల అభివృద్ధి కోసం కాదని పాలమూరు అధ్యయన వేదిక నాయకులు కేసీ వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం మండల పరిధిలోని చిత్తనూరు వ్యతిరేక పోరాట కమిటీ ఆధ్వర్యంలో జరుగు తున్న పాదయాత్ర ఆరోరోజుకు చేరింది. ఈ పాదయాత్ర మాధవరం, రాకుండా, కిష్టాపు రం గ్రామంలో ప్రారంభమై గోటూరు, కోంద్రోన్ పల్లి, పూసల్పాడు, బండ్లపల్లి, గ్రామాల్లోని ప్రజలను కలుసుకొని చిత్తనూరులో నిర్మిస్తున్న ఇథనాల్ కంపెనితో కలిగేనష్టాలను ఆయా గ్రామాల ప్రజలను పోరాట కమిటీ నాయకులు కలిసి వివరించారు. కోంద్రోన్‌పల్లిలో జరిగిన సభలో ఆయన ప్రజలనుద్దేశించి మాట్లాడారు.. చిత్తనూరులో నిర్మిస్తున్న ఇథనాల్ కంపెనితో చుట్టూ ఉన్న దాదాపు 30,40 గ్రామాలకు సంబంధించిన ప్రజలు భవిష్యత్తులో తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుందని, దాంతో వేలాదిమంది ప్రజల భవిష్యత్ జీవనవిధానం ప్రశ్నార్థకంగా మారుతుందని ఆరోపించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ల ధనవంతుల డబ్బు కలిగిన వాళ్ల ప్రయోజనాలను మాత్రమే కాపాడే రీతిలో పాలన కొనసాగుతున్నదని ప్రజల సమస్యలు పరిష్కరించే దిశలో పాలను కొనసాగడం లేదని ఆయన ఆరోపించారు. చిత్తనూరు యువకమండలి నాయకులు మురళి మాట్లాడుతూ.. మనం ప్రజలమంతా ఏకమై ప్రభుత్వాలు చేస్తున్న తప్పుడు విధానాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలని అందులో భాగంగానే చిత్తనూర్ కంపెనీ రద్దుకోసం పోరాడుతున్నామని అన్నారు. ప్రజలు ఈ పోరాటాన్ని తమ భవిష్యత్తు కోసం ముందుకు తీసుకుపోవాలని విజ్ఞప్తి చేశారు. కుల నిర్మూలన పోరాట సమితి ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు డి చంద్రశేఖర్ మాట్లాడుతూ.. కంపెనీ రద్దయ్యే వరకు పోరాటం చేయాలని కోరారు. కులనిర్మూలన పోరాట సమితి ఉమ్మడి జిల్లా కార్యవర్గ సభ్యుడు మహదేవ్, లక్ష్మయ్య, ఎక్లాస్పూర్ గ్రామ మల్లేష్, మధు, రామచంద్రయ్య, వెంకటయ్య, చిత్తనూరు మనివర్ధన్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో ఏవీఎన్ రెడ్డి



నవతలంగాణ- ధరూర్

పట్టణంలోని ప్రభుత్వ అభ్యసన ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ, అధ్యాపక ఉమ్మడి సంఘాల ఎమ్మెల్సీ అభ్యర్థి ఏ. వెంకట్ నారాయణ రెడ్డి ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్సీ ఎన్నికలలో గెలిపిస్తే ఉపాధ్యాయ, అధ్యాపక సమస్యలను పరిష్కరిస్తానని, ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న బదిలీలను చేపట్టెందుకు కృషిచేస్తామన్నారు. గతంలో గెలిచిన ఎమ్మెల్సీలు పార్టీ కార్యాలయాలలో క్యాంప్‌ఆఫీస్‌లు పెట్టుకున్నారని అలా కాకుండగా తనను గెలిపిస్తే సంఘాలకు అతీతంగా ప్రతి ఉపాధ్యాయ, అధ్యాపకులకు ఓ సపరేట్ క్యాంప్ కార్యాలయం తెరిచి ఎవరికి ఏ సమస్యలు వచ్చినా తెలియపరచేందుకు ఓ టోల్ ఫ్రీనంబర్‌ను అందుబాటులోకి తీసుకు వస్తామ న్నారు. మొదటి ప్రాధాన్యత ఓటువేసి గెలిపించాలని ఉపాధ్యాయులను కోరారు. ఈ కార్యక్ర మంలో టీపీఎస్ సంఘం సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నల్లమల్ల కళాకారుడు మొగులయ్యకు అరుదైన గౌరవం

నవతెలంగాణ - అచ్చంపేట రూరల్

నల్లమల్ల ప్రాంతానికి చెందిన పద్మశ్రీ అవార్డు గ్రహీత, కిన్నెర వాయిద్య కళాకారుడు దర్శన మొగులయ్యకు తెలంగాణ ప్రభుత్వం, సీఎం కేసీఆర్ గొప్ప గౌరవాన్ని కల్పించడంతోపాటు ఆత్మస్థైర్యం పెంచి అడిగిన వెంటనే రూ. కోటి నిధులు, 600గజాల ఇంటి స్థలాన్ని మంజూరు చేసిన సీఎం కేసీఆర్‌కు ధన్యవాదములు తెలియజేస్తున్నట్లు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. గురువారం హైదరాబాద్‌లోని సెక్రటేరియట్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, సీఎస్ శాంతకుమారి, రాష్ట్రక్రీడ, పర్యాటక, సాంస్కృతిక శాఖమంత్రి శ్రీనివాస్‌గౌడ్, షార్ట్‌చైర్మన్ ఆంజనేయులుగౌడ్, ప్రిన్సిపాల్ సెక్రటరీ సందీప్‌కుమార్, సుల్తానియాలతోకలిసి పద్మశ్రీ దర్శనం మొగులయ్యకు హైదరాబాదులో 600గజాల ఇంటిస్థలం కేటాయిస్తూ ఉత్తర్వులను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే గువ్వల మాట్లాడుతూ.. రాష్ట్రంలోని అన్నివర్గాలతోపాటు కవులు, కళాకారుల సంక్షేమానికి సీఎం కేసీఆర్ పెద్దపీట వేశారన్నారు. నల్లమల్ల నిరుపేద కళాకారుడైన మొగులయ్యను అక్కున చేర్చుకున్న సీఎం కేసీఆర్‌కు అచ్చంపేట ప్రజల పక్షాన మరొక్కసారి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ప్రకటించారు. అంతరించిపోయిన కిన్నెర కళకు జీవం పోస్తున్న మొగులయ్య తన కళ ద్వారా అచ్చంపేట ఖ్యాతిని ప్రపంచానికి చాటారని కొనియాడారు. యువత, మనిషి ఏ రంగంలోనైనా రాణించాలంటే ఎన్ని ఒడిదుడుకులు వచ్చినా పట్టు విడవకుండా సాధన చేస్తే అనుకున్న రంగానికి చేరుకోవడం మొగులయ్యను స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. అచ్చంపేట ప్రాంతం కళలకే కాదు క్రీడాకారులు కూడా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అచ్చంపేట ఖ్యాతిని నిలబెట్టే విధంగా కావాల్సిన ప్రణాళికలను రూ పొందించుకొని ముందుకు వెళ్లడంతోపాటు, క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు.



కొనసాగుతున్న కంటివెలుగు



నవతెలంగాణ - గట్టు

మండలంలో గురువారం మిట్టదొడ్డిలో కొనసాగుతున్న కంటివెలుగు కార్యక్రమాన్ని డాక్టర్ తిమ్మప్ప, సీహెచ్‌వో హుస్సేన్ పరిశీలించారు. రీడింగ్ అద్దాలు 15మందికి అందజేశారు. అవసరమైన వారికి రీడింగ్‌గ్లాస్ పరీక్షలు చేసిన అనంతరం కొంతమందికి ప్రిస్క్రిప్షన్ అద్దాలు అందజేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా మండలంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో ఎన్సీడీ కిట్లు పంపిణీ చేశారు. ఈ కిట్లో ఉదయం, మధ్యాహ్నం, రాత్రి వాడే మందులు ఉంటాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ మాక్సుద్దు, వెంటాద్రినాయుడు, సోమ శేఖరు, హెల్త్ అసిస్టెన్స్, నాగారుజు, ఏఎన్‌ఎంలు పార్వతి, డాక్టర్ నరేష్, స్వర్ణలత, విఘ్నేశ్వరీ ఆశావర్కర్లు పాల్గొన్నారు.

మల్దకల్: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడుత కంటివెలుగు కార్యక్రమం విజయవంతగా కొనసాగుతున్నాయి. గురువారం మండలంలోని రెండు టీంలు పనిచేస్తుండగా రైతు వేదికలో ఏర్పాటుచేసిన కంటివెలుగులో ఇప్పటివరకు 2,680మంది కంటి పరీక్షలు చేయించు కున్నారని, అందులో150మందికిగాను కంటిఅద్దాలు అందించినట్లు డాక్టర్ జయమ్మ తెలిపారు. అవసం ్మైన వారికి రీడింగ్‌గ్లాస్ పరీక్షలు చేసిన అనంతరం కొంతమందికి ప్రిస్క్రిప్షన్ గ్లాస్ అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కంటి వెలుగులో డాక్టర్ జయమ్మ, పీహెచ్‌ఎన్ రామేశ్వరమ్మ, సరస్వతి, నవీన, డీఈవో తరుణ్‌కుమార్, అప్తాల్మిక్ సురేష్, ఆశాలు సుజాత, పరిమళ, సులోచన, నరసమ్మ అనిత పాల్గొన్నారు.



మల్దకల్‌లో..

కంటివెలుగును సద్వినియోగం చేసుకోవాలి

నవ తెలంగాణ- మరికల్

మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యం లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్యోగం చేసుకోవాలని హెల్త్ సూపర్వైజర్, జిల్లా డీఐవో శైలజ కోరారు. బుధవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని సబ్‌సెంటర్లో నిర్వహిస్తున్న కంటివెలుగు కార్యక్రమాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీచేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో కొనసాగుతున్న కంటివెలుగు కార్యక్రమాన్ని మండలంలో ఉన్న ప్రతిఒక్కరూ సద్విని యోగం చేసుకోవాలన్నారు. మండలంలో కంటివెలుగు పథకం కింద 21 64 మందికిగాను పరీక్షలు కంటిఅద్దాలను ఇచ్చినట్లు తెలిపారు. ఆమెతో పాటు హెల్త్ సూపర్వైజర్ గోవిందరాజులు, సువర్ణ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

డైరీ ఆవిష్కరణ

నవతలంగాణ- ధరూర్



జిల్లా వైద్య ఆరోగ్యఅధికారి డాక్టర్ శశికళ, డిప్యూటీ డీంహెచ్‌ఓ డాక్టర్ సిద్ధప్ప చేతుల మీదుగా గురువారం కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ తెలంగాణ మెడికల్ అండ్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ తరపున జిల్లా వైద్య ఆరోగ్యశాఖ డైరీ ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య సిబ్బంది రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

మోటార్లకు ఆటోమేటిక్ స్టార్టర్లు తీసివేయాలి

• ఉప సంచాలకులు మహమ్మద్ భాష

నవతెలంగాణ- ఉండవల్లి

రైతులు ఆటోమేటిక్ స్టార్టర్లతో విద్యుత్ వృథాఖర్చవుతుందని మరోపక్క నీళ్లు వృథా పోతుంటాయని ఇది గమనించి ఆన్ ఆఫు కచ్చితంగా మోటా ర్లకు బిగించుకోవాలని సబ్‌డివిజన్ కార్యాలయంలో ఉపసంచాలకులు భాష తెలిపారు. గురువారం ఉన్నతాధికా రుల ఆదేశాలమేరకు నిరంతరం విద్యుత్‌సరఫరాలో భాగంగా రైతుసోదరులపై విజ్ఞాపన అమలు చేయాల్సిన బాధ్యత రైతు సోదరులపై ఉన్నదని వారు ఒక ప్రకటనలో తెలిపారు. వ్యవసాయానికి నిరంతర విద్యుత్ సరఫరా జరుగుతున్నది. యూనిట్ ధర 10 నుంచి 14 రూపాయలు వరకు ఖర్చుపెట్టి విద్యుత్ కొన డంతో నెలకు సరా సరి 1500 కోట్లు వరకు విద్యుత్ సమస్యకు వెచ్చిం చా ల్సిన పరిస్థితి ఏర్ప డింది. విద్యుత్ అవసరాల నిమిత్తం వాడాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.